17వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,4 ఏప్రిల్ 2024


# 'సూర్య' ఎం.డి.సూర్యప్రకాశరావుకు శాలువాతో ఘన సన్మానం

**- సత్యనారాయణ స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేత**

**కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఎస్.పి.ఆర్. పబ్లికేషన్, సూర్య ఎండి నూకారపు సూర్యప్రకాశరావుకి శాలువాతో రీజనల్ మేనేజర్ రాజారావు, సూర్య ఉమ్మడి గోదావరి జిల్లాల బ్యూరో కొమ్మన సతీష్ లు బుధవారం హైదరాబాద్‌లో ఘన సన్మానంనిర్వహించారు. సత్యనారాయణస్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు. జాతీయ తెలుగు దినపత్రిక సూర్య పేపర్ డైరెక్టర్ రామచంద్రరావు, ఎపి నెట్వర్క్ ఇన్చార్జ్ బాస్కర్ లకు కలియుగ దైవం సత్యనారాయణ స్వామివారి ప్రసాదం అందించడం జరిగింది. అనంతరం సూర్య ఎం.డి. జిల్లాల సమావేశం నిర్వహించారు.





# పిఠాపురం జనసేనలో లోకల్ పంచాయతీ

## ఎంపి అభ్యర్థి తీరుపై అసంతృప్తి...





**- సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకోని తంగెళ్ళ**
**- పిఠాపురంలో నడిపించే నాయకుడికై జనసైనికుల ఎదురుచూపులు**
**- సొంత పార్టీ కార్యకర్తలకు దక్కనివ్వని పవన్ దర్శనం**
**- కోవర్ట్ నాయకులకు పెద్దపీట వేస్తున్నారంటూ ఆవేదన - పొగ రాజేస్తున్న అవకాశవాదులు..**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో**

పిఠాపురంజనసేనలోఅసంతృప్తిజ్వాలలు ఎడిసిపడుతున్నాయా...అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. మా నియోజకవర్గ జనసేన ఇన్చార్జిని మార్చండి మహాప్రభో అంటూ..పిఠాపురంనియోజవర్గజనసైనికులు వేడుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న తంగేళ్ల ఉదయ శ్రీనివాస్...పార్టీ కోసం పనిచేసిన అసలు కార్యకర్తలను పట్టించుకోవడం లేదని,తనచుట్టూ ఉన్న కొందరు కోవర్టు నాయకులకే పెద్దపీట వేస్తున్నారని జనసేన జండా మోస్తున్న జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తంగేళ్ల శ్రీనివాస్ ప్రవర్తనలో పూర్తిస్థాయి మార్పు వచ్చిందని,పిఠాపురం గురించి ఏ విషయం చెప్పినా తంగెళ్ళ అసలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు జనసైనికుల్లో వ్యక్తమవుతున్నాయి. అధినేత పవన్ పోటీ చేసే పిఠాపురంలో... ప్రస్తుత ఇన్చార్జి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలతో పార్టీకి నష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకాలం పార్టీ కోసం కష్టపడి పని చేసిన అసలు సిసలైన జనసేన నాయకులను, వీర మహిళలను పక్కన పెట్టి సొంత రాజకీయాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టీ టైంవ్యాపారంలాజనసేనపార్టీని చూడకూడదని.. ఇప్పుడు తాజాగా పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో... క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు పార్టీని, పవన్ ఆశయాలను బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఇదే ఇన్చార్జి ఉదయ్‌తో వెళితే భవిష్యత్తులో కష్టమేనన్న అభిప్రాయాలు జనసైనికులు వ్యక్తం చేస్తున్నారు. పవన్ పిఠాపురం నుండి పోటీ చేస్తానని ప్రకటించారు..పవన్ వస్తున్నారు, వెళ్తున్నారు... ఇంతవరకూ బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసే ప్రణాళిక, ప్రోత్సాహము లేక, అసలు పార్టీలో ఏంజరుగుతుందోతెలియకఅంతా అయోమయంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో జనసేన పార్టీకి నాయకత్వ కష్టాలు మొదలయ్యాయా... అంటే అవును అనే సమాధానం వినిపిస్తుంది.తమను క్షేత్రస్థాయిలో నడిపించే నాయకుడు ఎవరో తెలియక, అసలుపార్టీలోఏం జరుగుతుందో సరియైనసమాచారంరాకజనసైనికులు అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నతంగెళ్ళఉదయ్‌తమను పట్టించుకోవడంలేదని,కాకినాడఎంపి అభ్యర్థిగా ఉన్నారు కాబట్టి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు నుండి తప్పించి,తమను నడిపించే స్థానిక నాయకులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని జనసేన పార్టీ అసలు కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**వర్మ ఉమ్మడి ఇంచార్జి అయితే...**టిడిపి జనసేన బిజెపి పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవర్గ ఉమ్మడి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మను ప్రకటిస్తారని చర్చ జోరుగా నడుస్తుంది. వర్మ ఉమ్మడి ఇన్చార్జ్ అయితే జనసేనకు లాభమా? నష్టమా? అన్న లెక్కలు వేస్తున్నారు జనసైనికులు. కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న పిఠాపురంలో మూడు పార్టీల ఉమ్మడి ఇన్చార్జిగా వర్మను ప్రకటిస్తే... గ్రామస్థాయిలో టిడిపి నాయకులకు కార్యకర్తలకే ప్రాధాన్యత దక్కుతుందని, అదేజరిగితే... జనసేన పార్టీ కోసం ఇంతకాలంకష్టపడి పని చేసిన జనసేన నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**స్థానిక జనసేన నాయకుడికే ఇంచార్జి...**స్థానిక జనసేన నాయకుడికే నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తుంది.ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఇంచార్జి తంగెళ్ల శ్రీనివాస్ తో ఎన్నికలకు వెళ్లడం కష్టమేనని, పిఠాపురంలో కాపు సామాజిక వర్గ ఓట్లు చాలా బలంగా వున్నాయని, టీడీపీ ఇంచార్జి వర్మను ఉమ్మడి ఇంచార్జిగా నియమిస్తే... గ్రామ స్థాయిలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య చీలిక ఏర్పడి కాపు సామాజిక వర్గ ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని, స్థానిక జనసేననాయకులనే ఇంచార్జిగా నియమించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పిఠాపురంలో పవన్ విజయానికి కృషి చేస్తా...

**- జనసేన నాయకులు పెసంగి ఆదినారాయణ**





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జనసేన నాయకులు పెసంగి ఆదినారాయణ తెలిపారు. జనసేన పెద్దలు నాగబాబు, పిఠాపురం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త శ్రీనివాస్ లను పెసెంగి ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులపై చర్చించారు. కూటమి నాయకులను, పెద్దలను, ప్రజలను, జనసైనికులను, ప్రజలను సమన్వయపరచి పవన్ కళ్యాణ్ విజయానికి కృషి చేస్తానని, పవన్ కు భారీ మెజార్టీ అందించేందుకు పిఠాపురం ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని ఈ ఎన్నికల్లో పిఠాపురం నుండి జనసేన అధినేత పవన్ భారీ మెజార్టీ గెలవబోతున్నారని, ఆ గెలుపులో తాను కూడా భాగస్వామి అవుతున్నందుకు సంతోషంగా ఉందని పెసంగి ఆదినారాయణ తెలిపారు.

# లక్ష్మణమూర్తికి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ మార్చి 31న పదవీ విరమణ చేసిన సందర్భంగా ఎం.లక్ష్మణ మూర్తికి బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కాకినాడ డిఎం & హెచ్‌వో లో ఎం.లక్ష్మణ మూర్తి దంపతులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎపీఎన్జీవో అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఎపీఎన్జీఓ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహనరావు, జిల్లాకార్యదర్శిపేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, కాకినాడ యూనిట్ అధ్యక్షులు ఎ. సత్తిరాజు, కరప యూనిట్ అధ్యక్షులు రవి, మినిస్టీరియల్ జిల్లా అధ్యక్షులు వీరాజీ మరియు స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్‌ఈ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు.

# కొత్తపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :**రావులపాలెంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రజా గళం సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజాగళం సభకు విచ్చేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి కొత్తపేట నియోజకవర్గం పసుపు సైనికులు, జన సైనికులు బిజెపి కార్యకర్తలు స్వాగతం పలికారు ఈ సమావేశంలో చంద్రబాబు మాటాడుతూ జగన్ ప్రభుత్వం మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి నాణ్యతలేని మద్యాన్ని అమ్మి ఆడ బిడ్డల జీవితాలతో ఆడుతున్నాడని కిరాణా కొట్టుల్లో గంజాయి అమ్ముతు న్నడన్నారు.2019లో బాబాయిని చంపేసి సానుభూతితో ముఖ్యమంత్రి పీఠం ఎక్కాడు.వాలంటీర్లు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు వాలంటీర్లు రాజకీయం చేస్తే నేను చూస్తూ ఊరుకోనని కోడి కత్తి కమలహాసన్ ప్రతిపక్షాలమీదబురదచల్లడానికి పెన్షన్ దారులను ఇబ్బంది పెడుతున్నార న్నారు.శవ రాజకీయాలు చేసి రాజకీయ లబ్ది పొందాలని జగన్ చూస్తున్నాడు.ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చాక ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ ఇంటికి పంపిస్తాం.కోనసీమలో మంచినీరు అడిగితే కొబ్బరినీరు ఇచ్చే ప్రజలు అంటే నాకుచాలాఇష్టం.ఆక్వా రంగంలో ఆంధ్రప్రదేశ్ కు అనుకూలమైన మద్దతు ధర లేక కుప్పకూలిపోయింది.కోనసీమ జిల్లాలో అంబేద్కర్ కి అవమానం జరిగింది 30 మంది యువకులను జైల్లో పెట్టారు.కాపులకు ఈ ప్రభుత్వం న్యాయం చేయేదు నేను ఒక సంవత్సరానికి 1000కోట్లు ఇచ్చాను.మహిళలకు వంటగ్యాస్ ఆత్మ గౌరవం కింద మరుగుదొడ్లు కట్టించాను.మహిళలు వ్యక్తిగతంగా ఆదాయం వచ్చే విధంగా హామీ ఇస్తున్నాను.సత్యానందరావు చెప్పిన పనులన్నీ చేస్తాను మీరు ఓట్లు వేసి గెలిపించే బాధ్యత మీదేఅని చెప్పారు.కుల మత రాజకీయాలు చేసి వర్గాలతో చిచ్చు పెడుతున్నాడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు









# అమలాపురంలో వైసీపీకు పెరుగుతోన్న గ్రాఫ్..

**అమలాపురం,సూర్య ప్రతినిధి:**
ప్రతికూల పరిస్థితుల్లోంచి అనుకూలతగా మార్చుకుని క్రమ క్రమంగా వైసీపీ తన గ్రాఫ్ పెంచుకుంటోందా..? ప్రత్యర్థి పార్టీ మరో రెండు పార్టీల మద్దతుతో ముందుకు సాగుతోన్నా అధికార వైసీపీ అమలాపురంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందా.. తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలను పరిశీలిస్తే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీనుంచిబలమైనఅభ్యర్థిగా సిట్టింగ్ పినిపే విశ్వరూప్ తన శ్కైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు..ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అటు తండ్రి విశ్వరూప్, ఇటు తనయుడు డాక్టర్ శ్రీకాంత్ ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి, అభివృద్ధి గురించి తెలియజేసిన అనుకూల పరిస్థితి అండగా ఉండగా అసంతృప్తిలో నిస్తేజంగా ఉండిపోయిన పక్కపార్టీల కార్యకర్తల్లో ఈసారి విశ్వరూప్ అయితేనే బెటర్ అనేలా తాజా పరిస్థితులు మారాయన్న చర్చ సాగుతోంది. అమలాపురం నియోజకవర్గం జనసేనకు కేటాయిస్తారని ఎన్నో ఆశలతో ఎదురు చూశారుఆపార్టీకేడర్అంతా.. అయితేఅనూహ్యంగా టీడీపీకు టిక్కెట్టు దక్కడంతో పూర్తి నిరాసలో మునిగిపోయిన పరిస్థితి ఉంది.. ఇదిలా ఉంటే జనసేన టిక్కెట్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన జనసేన ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు స్వయంకృతాపరాధం వెరసి వైసీపీకు మరింత కలిసొచ్చే అంశంగా మారింది. జనసేన మరో వర్గం టీడీపీ వెంటే ఉంటామని ప్రకటించినాఅనుకున్నంతస్థాయిలో పార్టీ కేడర్ ముందుకు వస్తున్న పరిస్థితి కనిపించడంలేదన్నవాదనలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే టీడీపీలో సొంత పార్టీలోనే అసంతృప్తి వాదులు పూర్తి నిస్తేజంలోప్రచారకార్యక్రమానికిపూర్తి దూరమయ్యారు. వారి అనుచరులు కూడా దాదాపు ఆమడ దూరంలోనే ఉంటున్న పరిస్థితి కనిపిస్తోంది. టిక్కెట్టు కోసం ప్రయత్నించిన ఇద్దరు ముగ్గురు కూడా స్వతంత్రులుగానామినేషన్‌వేసేందుకుసన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే టీడీపీ సీనియర్ నాయకుడు పరమట శ్యామ్ కూడా ఇప్పటికే తానుస్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ప్రకటించారు.

**వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోన్న విశ్వరూప్..**
**ప్రత్యర్థి ప్రతికూల పరిస్థితులు అధిగమించేనా..?**

**వ్యూహాత్మకంగా అడుగులు..**అమలాపురం నియోజకవర్గంలో తాము ఊహించిన పరిణామాలు నెవరేరకపోవడంతో తీవ్ర నిరాసలో మిన్నకుండిపోతున్న రెండు పార్టీల కేడర్ ఇప్పుడు పరోక్షంగా విశ్వరూప్‌కు అనుకూలంగా పనిచేసే అవకాశం లేకపోలుదన్న చర్చ జరుగుతోంది. ఎ వేమవరం గ్రామంలో ఉదయం టీడీపీలో చేరిన వారిని సాయంత్రంలోపు వైసీపీలోకి తీసుకొచ్చి చర్చకు తెరలేపారు విశ్వరూప్ అనుచరవర్గం. టీడీపీలో ఉండి గతంలో ఇబ్బంది పడ్డవాళ్లు పరోక్షంగా విశ్వరూప్‌కే మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

**విశ్వరూప్‌కు సానుకూలత ఇందుకేనా..**వివాదాలకు అత్యంత దూరంగా ఉండే వైసీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ ఆయన వ్యవహార శ్కైలే ఆయనకు మరింత సానుకూలంగా మారిందన్న మాటలు వినిపిస్తున్నాయి. ఎవ్వరినీ విమర్శించకపోవడం కూడా వ్యక్తిగతంగా విశ్వరూప్‌కు మరింత కలిసొచ్చేఅంశంగామారిందని అనుకుంటున్నారు. విశ్వరూప్ వల్ల తమకు మంచి జరగకపోయినా చెడ్డ మాత్రం జరగలేదు కదా ఆయనే బెటర్ అనే నిర్ణయానికి పక్క పార్టీ వాళ్లు సైతం అక్కడక్కడా అంటున్నారని చెప్పుకుంటున్నారు.

అమలాపురం అల్లర్ల గొడవల్లోనూ ఆయన ఎవ్వరినీ పల్లెత్తు మాట అనలేదని గుర్తుచేసుకుంటున్నారు.. ఇదిలా ఉంటే జనసేనలో ఉన్న ఆ సామాజిక వర్గానికి చెందిన చాలా మంది ఈసారి తమ పార్టీ అభ్యర్థి ఎలాగూ పోటీలో లేడు.. పక్కపార్టీ పల్లకీ మోయాల్సిన పరిస్థితి ఎందుకులే అంటున్న వారూ లేకపోలేదన్న వాదన వినిపిస్తోంది. ఏదిఏమైనా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం అనూహ్యంగా వైసీపీ గ్రాఫ్ పెరిందనడంలో ఎటువంటి సందేహం లేదంటున్నారు. ఈ పరిస్థితులు విశ్వరూప్ గెలుపును నల్లేరు మీద నడకగా మారుస్తాయాని వైసీపీ కేడర్ ధీమా వ్యక్తం చేస్తోంది.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
4 ఏప్రిల్ 2024


# బిక్కవోలు ఈవో బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గ్రూపు దేవస్థానంల కార్యనిర్వహణ అధికారిగా ఆకెళ్ల భాస్కర రామలింగం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బిక్కవోలులోని శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానాలు ఈ గ్రూపులో ఉన్నాయి. ఇప్పటివరకు ఇన్చార్జి ఈఓ గా పనిచేసిన రాంబాబు రెడ్డి పనిచేసారు. ఈ గ్రూపు దేవస్థానంల ఈవోగా రెండవసారి భాస్కర్ బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కీలక నిర్ణయాన్ని అమలు చేశారు. శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంలో అర్చకుల నివాసం లోపలి భాగం కనపడే విధంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు తొలగించారు. దీంతో అర్చక, బ్రాహ్మణ, పురోహిత సంఘాలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసాయి.

# చింతూరులో శబరి ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

## - ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని బుధవారం ఎస్.కే. మస్తాన్ జాని అధ్యక్షులుగా కార్యదర్శి వై.సత్య సారథ్యంలో చింతూరు మార్కెట్ రోడ్‌లో ప్రెస్ క్లబ్ కార్యలయాన్ని. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పార్టీ నాయకులంతా విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యలయానికి సీలింగ్ వేయిస్తానని మరియు ఏయిర్ కండిషన్ కి అయ్యే ఖర్చును మొత్తం ఇస్తానని అలాగే భవిష్యత్తులో నూతనంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చెయతలిస్తే ఆ ఖర్చును కూడ జమాల్ ఖాన్ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు, రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు నివేదికలు సమర్పించాలి

## - ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :**ఏజెన్సీప్రాంతంలోని గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకుసంబంధించినివేదికలు సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధితఅధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు ఐటీడీఏ పీవో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో బాగా వెనుకబడిన కొండ రెడ్డి కులస్తులకు కరెంటు సౌకర్యం, రహదారులు, పక్కా గృహాలు ఏర్పాటు చేయడం, అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం కొరకు ఐదు సంవత్సరాల యాక్షన్‌ప్లాన్ నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయనఆదేశించారు.ముందుగాపక్కాగృహాలు ఏర్పాటుకు ఇప్పటివరకు ఏజెన్సీ ఏడు మండలాలలో ఎంతమంది కొండ రెడ్డి కులస్తులకు గృహాలు ఏర్పాటు చేయుటకు గుర్తించింది, ఎంతమందికి గృహాలు మంజూరు అయ్యాయి, ఇప్పటివరకు ఎన్ని గృహాలకు పనులు జరుగుచున్నవి నివేదిలు సమర్పించాలని గృహనిర్మాణశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆయన ఆదేశించారు. అలాగే ఏజెన్సీలో ఇప్పటివరకు ఎన్ని గ్రామాలలో త్రాగునీరుఏర్పాటు చేసింది, ఇంకా ఎన్ని గ్రామాలలో త్రాగునీరు ఏర్పాటు చేయవలసి ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. ఈపీడీసీఎల్ ద్వారా ఏడు మండలాల పరిధిలో ఎన్ని గ్రామాలలో ఎంతమంది కొండ రెడ్డి కుటుంబాలకు కరెంటు మీటర్లు ఏర్పాటు చేసింది, ఎన్ని ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసింది, ఎన్ని కిలోమీటర్లు కరెంటు వైర్లు ఏర్పాటు చేసింది, ఇంకా ఎన్ని గ్రామాలలో కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేయవలసి ఉన్నది ప్రతిపాదనలు తయారుచేసినివేదికలు సమర్పించాలని ఏపీ ఈపీడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆయన ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్‌విభాగం,రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా తారు రోడ్లు, సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు ఏర్పాటుకు సంబంధించిన నివేదికలు తయారుచేసి సమర్పించాలని సంబంధిత ఇంజనీర్లనుఆయన ఆదేశించారు. ఏజెన్సీలో అన్ని ఆశ్రమ పాఠశాలలకు ఫైబర్ నెట్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు, అదేవిధంగా ఏడు మండలాల పరిధిలో సుమారు 300 గ్రామాలకు బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్,నెట్ సౌకర్యం ఏర్పాటుకు సంబంధించి గ్రామాల వారీ నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఏజెన్సీ ప్రాంతాల్లో పక్కా భవనాలు లేనిస్కూల్స్, త్రాగునీటి సౌకర్యాలు గుర్తించి నివేదికలు సమర్పించాలని ఏజెన్సీ డీఈవో ను ఆయన ఆదేశించారు. ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బర్త్ వెయిటింగ్ హాల్స్, ప్రతీ ఐదు కిలోమీటర్లు లోపు ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా విలేజ్ క్లినిక్‌లు కొత్తవి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని ఎడియం అండ్ హెచ్‌ఓను ఆయన ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అదనపు తరగతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు కావలసి ఉంటే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని డిడిని ఆదేశించారు. ఏజెన్సీలో జిసిసి డిఆర్ డిపోలకు పక్క భవనాలు, గోడౌన్లు అదేవిధంగా ప్రతీ నెలాఖెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా చేయుటకుఏమేమిఅవసరంఉన్నది నివేదికలు తయారు చేసే సమర్పించాలన్నారు. అదేవిధంగా ఒక్కొక్క డిఆర్ డిపో పరిధిలో ఎన్ని రేషన్‌కార్డులు ఉన్నది జాబితా సమర్పించాలని ఆదేశించారు. ఏజెన్సీలో ఎక్కడెక్కడకమ్యూనిటీభవనాలు, మ్యూజియంలు ఏర్పాటు చేయాలోపరిశీలించి నివేదికలు సమర్పించాలని, అదేవిధంగా ఏజెన్సీలో అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు లేని వాటిని గుర్తించి కొత్త భవనాలు ఏర్పాటు చేయడం, అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు లేని వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేసే సమర్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏపీవో జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.అబు సలాం, ఏడియం అండ్ హెచ్ఓ జి.ప్రకాశం, జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి.శ్రీహరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజ్, యండి. యూసఫ్, ఏ.రవికుమార్, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ ఇంజనీర్లు సాయి సతీష్, రాజేంద్ర బాబు, శ్రీనివాసరావు, యస్ఓ టి.మార్తమ్మ జిసిసి ఎస్ఎం యం.నాగ వెంకట రాజారెడ్డి పాల్గొన్నారు.

# పింఛన్‌ల పంపిణీని పర్యవేక్షించిన కమిషనర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సచివాలయాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు బుధవారం పరిశీలించారు. స్థానిక రామారావుపేట, గాంధీనగర్, మెయిన్‌రోడ్డు, దుగ్గిరాలవారి వీధి, పగోడా మున్సిపల్ స్కూలు తదితర ప్రాంతాల్లోని సచివాలయాలను కమిషనర్ సందర్శించారు. పింఛన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పింఛన్‌లు అందజేయాలని, ఆమేరకు ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పింఛన్‌లు అందజేస్తున్న తీరును పర్యవేక్షించి సూచనలిచ్చారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉదయ్ శ్రీనివాస్, వనమాడి కొండబాబు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ మెయిన్ రోడ్ నందు జామియా మసీద్ కమిటీ వారు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు కఠిన ఉపవాసములు చేస్తున్న ముస్లిం సోదరులకు అల్లా కృప కటాక్షాలు కలగి, కాకినాడ నగర ప్రజలకు అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె. ఇజాజుద్దీన్, ఎస్.కె. బాబులు, తాజుద్దీన్, ఎస్.కె. రహీం, ఎస్.కే అలీషా, ఎం.డి మసూద్, గబ్బర్ సింగ్, ఎం.డి అన్సర్, ఎం.డి ఖాన్, ఎం.డి కాజా, కసుమూరు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనిమియా వ్యాధిపై అవగాహనా కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో గల, పిచ్చుకలపాడు ఆరోగ్య ఉపకేంద్రము నందు డాక్టర్ ప్రత్యూష్ ఆధ్వర్యంలో బుధవారం సికిల్ సెల్ ఎనిమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రత్యూష్ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, గూర్చి మరియు సికిల్ సెల్ వ్యాధి వారసత్వంగా వస్తుందని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అలానే వ్యాధి చికిత్స గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెచ్‌వి, ఏఎన్‌యం, యంఎల్‌హెచ్‌పి, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలి

## - అవగాహన ర్యాలీలో తహసీల్దార్ కృష్ణ జ్యోతి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఓటు హక్కు కలిగిన ప్రతీ పౌరుడు నిర్భయంగా వారికి నచ్చిన అభ్యర్థులకు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రంపచోడవరం తహసిల్దార్ ఎ.కృష్ణ జ్యోతి పిలుపునిచ్చారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి ఓటర్లకు అవగాహన ర్యాలీని బుధవారం తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, బిఎల్ఓ లతో ఓటర్లకు వివిధ రూపాలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణ జ్యోతి మాట్లాడుతూ రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో రంపచోడవరం మండలం పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రతీ పౌరుడు ఓటు హక్కు నిర్భయంగా ఉపయోగించుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు మన జన్మ హక్కు అని, మన రాష్ట్రాన్ని, మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా మనకు నచ్చిన అభ్యర్థులకు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఒక ఆయుధం అనే నినాదంతో తహసీల్దార్ కార్యాలయము నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూనియర్ కాలేజీ ఎదురుగా ఓటు హక్కు వినియోగంపై ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకునే విధంగా ఓటర్లకు విభూది బ్రదర్స్ వారిచే కళా ప్రదర్శన ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలనా అధికారి డి.ఎన్.వి. రమణ, ఎంపీడీవో హరికృష్ణ, రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ మోహన కుమార్, డిప్యూటీ తహసిల్దార్లు యన్.వి.వి. సత్యనారాయణ, బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు సూరమ్మ, ఇందిరా బాయి, వీఆర్వోలు గణపతి, సి.హెచ్. రవి, రమాదేవి, జి. ప్రభాకర్, జి.భూషణం, సత్యనారాయణ, రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్. సుధా ప్రకాష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల కరపత్రం ఆవిష్కరణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండలం పసుపల్లి గ్రామంలో పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి అసెంబ్లీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల కరపత్రం విడుదల చేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన తనను గెలిపించి జగన్ మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని ఇంటింట ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గం ఎన్నికల అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పి.కె.రావు, వైసీపీ రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు, వాసంశెట్టి తాతాజీ, జడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు విత్తనాల శేఖర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకవాడలో ఘనంగా గజ్జల పూజ, కోలాట భజన





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో గజ్జల పూజ, కోలాట భజన ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు దాస సాహిత్య ప్రాజక్ట్ గురువర్యులు నిమ్మగడ్డ వేంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అయోధ్య బాలరామ కోలాట భజన మండలివారు కాకవాడ గ్రామంలోని రామాలయంలో స్వామి సన్నిధిలో గజ్జల పూజ సందర్భంగా కోలాట భజన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువర్యులు నిమ్మగడ్డ వేంకట శివరామకృష్ణ హాజరైయ్యారు. కోలాట కార్యక్రమం దర్శకులు (టీ టీ.డి), నందరాడ శ్రీనివాస్ (కోలాట సమాచారకర్త) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.యస్., వి.హెచ్.పి., యస్.యస్.ఎఫ్. ప్రముఖులు, స్థానిక ధర్మ ప్రచార మండలి భక్తులు, గ్రామస్థులు, కాకవాడ, పరిసర గ్రామాల ప్రజలు సర్పంచ్ శ్రీ కొమరం పండుదొర, గ్రామపెద్ద కొమరం చిన్నాలుదొర, కోలాట భజన మండలి అధ్యక్షుడు కుర్ల శ్రీనివాస్, కోశాధికారి చోడి గంగాభవానీ, ఆర్గనైజర్ కలుముల పద్మ పాల్గొన్నారు. గతంలో మండలి నిర్వహణ సహాయార్థం ఎమ్మెల్సీ అనంతబాబు రూ.25,000లు విరాళం ఇవ్వడం జరిగిందని మండలి ఆర్గనైజర్ తెలియచేశారు. ఈ సందర్భంగా మారుమూల గిరిజన ప్రాంతంలో ఇటువంటి కోలాటం నేర్పించడానికి కారణమైన పద్మశ్రీ (ఎస్.ఎస్.ఎఫ్ జిల్లా కన్వీనర్), గురువర్యులు వేంకట శివరామకృష్ణకు ధర్మ ప్రచార సేవాభక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఓడలరేవు బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభం చేశారు. ముఖ్యఅతిథిగా అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు విచ్చేశారు. ఈయన వెంట అల్లవరం సబ్ ఇన్స్పెక్టర్ హరీష్ కుమార్ హాజయ్యారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో చదువు, హోదా, ధన సంపాదనతోబాటు ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని, క్రీడల వలన శారీరక మరియూ మానసిక ఆరోగ్యం కలుగుతాయని తెలిపారు.సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రమౌళి వియస్‌వి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. డీన్ డా. టీ.వీ. జనార్ధన రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన సెల్ ఫోన్ లో ఇంపాక్ట్ అనే యాప్ ఇన్‌స్టాల్ చేసుకావాలని సూచించారు. సభకు వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు టీ.దుర్గారావు, కే.సత్య నారాయణ, సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అందించిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పసుపల్లి, వక్కలంక, కముజువారిలంక గ్రామాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. మహిళలు అడుగడుగునా హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిఅయిన తనను, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా రాపాక వరప్రసాద్ లకు రెండు చోట్ల ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి మమ్మల్ని గెలిపిస్తే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా మంచి పాలన అందిస్తారన్నారు. బడుగు బలహీనవర్గాలను ఎదగనీయకుండా ఆణగదొక్కడమే చంద్రబాబు జీవిత ఆశయంగా పెట్టుకున్నాడన్నారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, నేలపూడి స్టాలిన్ బాబు మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్ లు మట్టపర్తి నాగరాజు, వాసంశెట్టి రేవతి, నాయకులు వాసంశెట్టి పెదబాబు, కొర్లపాటి కోటబాబు, నాగవరపు నాగరాజు, ముత్తాబత్తుల మణిరత్నం, జనుపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట అర్బన్ మరియు మండల పరిధిలోని బుధవారం నుంచి చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాలంటీర్లను పింఛన్లు పంపిణీకి అప్పజెప్పకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఆయా సచివాలయంలో పెంచల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయితే బుధవారం నుంచి మూడు రోజులు పాటు ప్రతి సచివాలయం పరిధిలో పంపిణీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. పట్నంలోని 15 సచివాలయాలు ఉండగా అన్ని సచివాలయంలోని పింఛన్ల కొరకు వృద్ధులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు అనేక సచివాలయంట వృద్ధులు బారులు తీరారు.

**-సజావుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో**

సామర్లకోట మండల పరిధిలో బుధవారం విస్తృతంగా పింఛన్ల పంపిణీ చేపట్టినట్లు ఎంపీడీవో శ్యామ్ సుందర్ తెలిపారు. మండలంలో మొత్తం 11వేల 957 మందికి పింఛన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు నేరుగా పింఛన్లను ఇంటి వద్దకే అందిస్తామని, ఇతరులకు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేపట్టడం జరిగిందని ఎంపీడీవో శ్యామ్ సుందర్ తెలిపారు. పింఛన్ల పంపిణీ కోసం ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్లు ఎంపీడీవో తెలిపారు.

# చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం ఎన్నికల ప్రచారం కోసం విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబునాయుడుకు పి. గన్నవరం ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ పూలగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. స్వాగతం పలికినవారిలో గిడ్డి సత్యనారాయణతోటు జనసేనపార్టీ నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ది. 05.04.2024వ తేదీ అనగా శుక్రవారము ఉదయం 10.00 గం. నుండి సాయంత్రము 06.00 గం. ల వరకు 33/11 కెవి అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రము నందు పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంపుదల పనుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. కావున అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రము పరిధిలో గల నరసింహారోడ్, శివాలయం వీధి, తారకరామనగర్, ఘాటీ సెంటర్, కొవ్వూరు రోడ్, సుందర్ నగర్, పప్పుల మిల్ ఏరియా, రిక్షాల పేట, పరదేశమ్మ పేట, ప్రసాదరావు నగర్, సత్యదేవి నగర్, ముగ్గుపేట, రెల్లిపేట, బాపూజీ నగర్, పద్మనాభ నగర్, మేకా నారాయణమ్మ తోట, కాపుల వీధి, మున్సిఫ్ జంక్షన్, కొవ్వూరు, డి-మార్ట్, శుభం కౌంటీ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునని విద్యుత్ శాఖ కాకినాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# రౌతులపూడిలో వైఎస్ఆర్ సిపి ఇన్చార్జ్ వరుపుల సుడిగాలి పర్యటన



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు రౌతులపూడి పరిసర గ్రామాల్లో బుధవారం సుడిగాలి పర్యటన చేసి అనేక శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు.గిడజాంలో టిడిపిని వీడి వరుపుల సుబ్బారావు సమక్షంలో వైఎస్ఆర్ సీపీపార్టీలోకి వనిమిన వీర వెంకటసత్యనారాయణ, వనిమిన వెంకటరమణ ,వనిమినా రాజా, గొర్లి చంద్రరావు, గొర్లి వెంకటేశ్వరరావు , గొర్లి అప్పారావు, వనిమిన సుబ్బలక్ష్మి,వనిమిన గంగ భవాని, వనిమిన కామేశ్వరి సుమారు 20 కుటుంబాలు టీడీపీనీ వీడి వైఎస్ఆర్సీపీలో చేరారు. ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు మరియు వరుపుల సుబ్బారావు నాయకత్వానికి ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలియపరిచారు.వీరందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం ఎ మల్లవరం గ్రామంలో వనం చినబాబులు కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనారోగ్యంతో ఉన్న బలపాటి నూకరాజు,బేతా రాంబాబులతో కలిసి వారి యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకుని మల్లవరం గ్రామంలో ఇటీవల మృతి నొందిన జెర్రిపోతుల శ్రీను, బొడ్డు ముసలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామ వైసిపి నాయకులు, మాజీ ఎంపియుపి స్కూల్ చైర్మన్ కాకి చిట్టి బాబు, మాజీ సర్పంచ్ అడిగర్ల అప్పలస్వామి,కాకి నాని మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

## - జూన్ 12న పున:ప్రారంభం- డివైఇఓ ఆర్‌జెడి రాజు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలకు ఈ నెల 24వ తేది నుంచి వేసవి సెలవులు ప్రకటించడం జరిగిందని పిఠాపురం డివైఇఓ ఆర్‌జెడి రాజు తెలిపారు. జూన్ 12వ తేదిన పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు ముగిసాయని, 1 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగానే 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు 6 నుంచి 19వ తేది వరకు వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మరో రెండు రోజులలో మూల్యాంకనం పూర్తి చేసి, విద్యార్థులకు ఫలితాలు ప్రకటించడంతో పాటు, విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు కూడా అందించడం జరుగుతుందని డివైఇఓ తెలిపారు.

# ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ఈనెల 4వ తేదీ నుండి ఇళ్ల వద్దే సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేస్తామని స్థానిక ఎంపీడీవో హరికృష్ణ బుధవారం తెలిపారు. పింఛనుదారులు వారి పెన్షన్ కోసం గ్రామ సచివాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు చుట్టూ తిరగవద్దని ఆయన సూచించారు. ఎండలు తీవ్రత, వడ గాల్పులు ప్రభావంతో వృద్ధులు, పింఛనుదారులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల పింఛనుదారులు ఇళ్లు వదిలి పింఛను కోసం గ్రామ పంచాయితీ కార్యాలయాలు, సచివాలయాలకు రావద్దని ఎంపిడిఓ హరికృష్ణ సూచించారు. ఏప్రిల్ మాసానికి సంబంధించి ఈనెల 4 నుండి పింఛనుదారుల ఇళ్లకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది వచ్చి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు.

# ఆరోగ్య రాజమండ్రి మా ప్రధాన ధ్యేయం

- -నేరాల నియంత్రణకు రక్షణ దళం ఏర్పాటు
- -టూరిజం హబ్‌గా మారుస్తాం
- -ప్రధాన క్రీడలకు కోచింగ్ ఏర్పాటు
- -రాష్ట్ర పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు మంచి స్పందన
- -మీడియా సమావేశంలో నగర మేనిఫెస్టో ప్రకటించిన ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలందరికీ నచ్చే విధంగా తమ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగింది కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోను ఆశీర్వదించిన విధంగానే తమ మ్యానిఫెస్టోను ఆశీర్వదిస్తారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 37వ డివిజన్ లలితానగర్‌లోని బోధి స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి సంబంధించి తాను ఎమ్మెల్యే అయిన తరువాత చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమం, రక్షణ కోసం తీసుకునే చర్యలతో రూపొందించిన ఐదు అంశాల మ్యానిఫెస్టోను టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో విజయవంతంగా ముందుకు వెళుతోందన్నారు. నగరంలో తాము పరిశీలించి ప్రజలకు అవసరమైన అంశాలతో రూపొందించిన రాజమండ్రి సిటీకి సంబంధించిన మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకువచ్చామన్నారు. నగరాన్ని టూరిజం హబ్‌గా మారుస్తామన్నారు. గౌతమి ఘాట్, సరస్వతి ఘాట్, పుష్కర ఘాట్లను అనుసంధానం చేస్తూ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. టెంపుల్ టూరిజానికి సంబంధించి సర్క్యూట్ ద్వారా ట్రాన్స్పోర్ట్, రెస్టారెంట్ తదితర వాటిని అభివృద్ధి చెయ్యడ జరుగుతుందన్నారు. రాజమండ్రి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి



పోటీలకు వెళ్లే క్రీడాకారులకు స్కాలర్‌షిప్లు ఇస్తామని, మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ప్రధాన క్రీడలకు కోచింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల నియంత్రణ కోసం రాజమండ్రి రక్షణ దళం ఏర్పాటు చేస్తామన్నారు. ఎమర్జెన్సీ కాల్ బాక్సలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలోనే తొలిసారిగా హెల్త్ ఏటీఎంలను దశలవారీగా ఏర్పాటు చేస్తాం. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా నగరాన్ని మలేరియా డెంగ్యూ రహితంగా తీర్చిదిద్దుతామన్నారు. రాజమండ్రిలో ఐటీ స్టార్టప్ కంపెనీ ఏర్పాటుకు అనుకూలంగా ఇంక్యూ బేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక కంపెనీల్లో యువతకు ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తాచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కల్చరల్ హబ్‌గా ఉండాల్సిన రాజమండ్రి వైసిపి పాలనలో క్రైమ్ హబ్‌గా మారిందని ఆరోపించారు. కాగా పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం కావాలనే ఖజానాలో సొమ్ము ఖాళీ చేసిందన్నారు. ఎప్పటి మాదిరిగానే అర్హులకు పెన్షన్లు పంపిణీ చేయాలని ఇటీవలే రిటర్నింగ్ ఆఫీసర్‌ను లిఖితపూర్వకంగా కోరడం జరిగిందన్నారు. అయితే పెన్షన్లు ఇచ్చేందుకు డబ్బుల్లేక పెన్షన్లు ఇచ్చేందుకు కూటమి అడ్డు తగులుతోందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వాలంటరీ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్లు బలవంతంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగం చేస్తున్నారని, నగరంలో ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఉద్యోగులు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు. టిడిపి... జనసేన... బిజెపి కార్యకర్తలు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులకు సహకరిస్తారన్నారు. అమ్మఒడి పథకాన్ని వైయస్ఆర్‌సీపీ కావాలని దూరం చేసిందని, తమ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి ఒక్కొక్కరికీ 15 వేల రూపాయిలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పెంచిన ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులను తగ్గించడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచనలు, నిర్ణయాలతో తాము ముందుకు వెళుతున్నామని, తమను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ, నగర అధ్యక్షులు వై శ్రీను, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, తెలుగు యువత నగర కమిటీ అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ, నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్, అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి, తెలుగు మహిళ నగర కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి విశ్వనాథ రాజు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, ఉపాధ్యక్షులు బూర రమణ, టీడీపీ నాయకులు నిమిషకవి, కె శ్యామల, జనసేన పార్టీ నాయకులు రాజేష్ కన్నా, బాషా లిమ్రా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బలబద్రపురం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** బలబద్రపురం గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా గ్రామానికి చెందిన గోపిశెట్టి సుబ్రహ్మణ్యం, గోపిశెట్టి చిన్న బ్బాయి లకు చెందిన పూరిపాక పూర్తిగా దగ్ధమై మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వారిని పరామర్శించి రేపు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పాక్క ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కట్టమూరి రామకృష్ణ, మరోతి కృష్ణ, యర్ర పరమేశు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలలో ఫించన్లు పంపిణీ చేసిన ఎంపిడిఓ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయాలలో ఇవ్వడం జరుగుతుందని, ఎంపిడిఓ ఎం.ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దాపురం మండలంలో 23 గ్రామ పంచాయతీలలో సుమారు 11,962 ఫించన్ల లబ్దిదారులు ఉన్నారని, ఆయా సచివాలయాల ద్వారా ఫించను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని జె.తిమ్మాపురం గ్రామంలో ఫించన్ల పంపిణీని ఆమె పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎం.డి.సుభాని, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# వైయస్సార్సీపి పెరవలి మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణకు పుత్రవియోగం

## -వీరమల్లు కుమారుడు శ్రీనివాస్ ఆకస్మిక మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఉసులుమర్రు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వీరమల్లు సత్యనారాయణ కుమారుడు వీరమల్లు శ్రీనివాస్ (49) సోమవారం అస్వస్థకు గురికావడంతో రాజమహేంద్రవరంలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చగా చికిత్స పొందుతూ ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్‌కు భార్య ప్రమీలరాణి ఇరువురి కుమార్తెలు ఒక కుమారుడు కలడు. శ్రీనివాస్ భౌతికకాయాన్ని మంగళవారం ఉదయం బస్సులుమర్రు గ్రామంలో వార్ స్వగృహంలో నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు సందర్శించి నివాళులర్పించారు . పెరవలి ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు తో పాటు పార్టీలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలు శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించారు వీరమల్ల శ్రీనివాస్ ప్రస్తుతం పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో ఆర్బికే అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. మృతుడు శ్రీనివాస్ తండ్రి పెరవలి మండల వైసీపీ అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ మూడున్నర దశాబ్దాలు పాటు వివిధ హోదాలలో పనిచేసి గ్రామానికి మండలానికి అనేక సేవలు చేశారని ఏడు పదులు దాటిన వయసులో వీరమల్లుకు పుత్రవియోగం జరగటం చాలా బాధాకరమని నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు అన్నారు వీరమల్లు సత్యనారాయణ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా కూడా పనిచేస్తున్నారు. వీరి ఏకైక కుమారుడు వీరమల్లు శ్రీనివాస్ మృతి పట్ల మండలంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు అభిమానులు స్వయంగాను ఫోన్ ద్వారా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉసులుమర్రు ఎంపీటీసీ జర్నీ వరలక్ష్మీదేవి వైసిపి నాయకులు కరటూరి గోపి తోట సురేష్ కౌరు శ్రీనివాస్ రామడుగుల సూర్యనారాయణ డోలురి శ్రీనివాస్ తోట బుల్లబులు తదితరులు పాల్గొని వీరమల్లు శ్రీనివాస్ కు నివాళులు అర్పించి శ్రీనివాస్ తండ్రి వీరమల్లు సత్యనారాయణ కు ధైర్యం చెప్పారు.

# జగన్ పాలనలోనే ప్రజలకు న్యాయం బౌనర్లతో పవన్ ప్రజలను భయపెడుతున్నాడు

- అక్కడ జగన్... రూరల్లో వేణు గెలిచి తీరుతారు
- మీడియా సమావేశంలో కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల మనసు ఎరిగిన జగన్మోహన్ రెడ్డి పాలనతోనే వారికి న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. రాజమండ్రి రూరల్ బొమ్మూరు గ్రామంలోని రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణు కార్యాలయంలో వేణుతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు కాపులను అనగదొక్కాలని చూస్తే జగన్మోహన్ రెడ్డి అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఉద్దేశంతో కాపుల ద్రోహి పవన్ కళ్యాణ్ తో పొత్తు ఏర్పరచుకుని కుటిల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఎన్ని దుర్మార్గపు రాజకీయాలు చేసినా, ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా జగన్మోహన్ రెడ్డి చరిష్మా ముందు ఓడిపోక తప్పదని ధీమా వ్యక్తం చేశారు. ఇక పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే కాపుల ఆత్మ గౌరవాన్ని చంద్రబాబు వద్ద తాకట్టు పెట్టేసాడని విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ బుద్ధిలేని పనులు చేస్తున్నాడని, ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు ఇచ్చి బౌన్సర్లను పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. దుమ్ము పడకూడదు, దూళిపడకూడదు, నన్ను ఎవరు ముట్టుకోకూడదు అంటూ బౌన్సర్లతో జనాలను కొట్టించే నాయకులు రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి నీచ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మరని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పి పేదల మనిషి జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ పట్టం కడతారని అన్నారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు గొందేశి శ్రీనివాసులు, నక్కా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరీ పరిసర ప్రాంతాల్లో ఇసుక త్రవ్వకాలు జరుపరాదు

–కలెక్టర్ మాధవీలత



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కే. మాధవీలత వారి ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. గోదావరీ వంతెన పరిసర ప్రాంతాల పరిధిలో 500 మీటర్ల దూరం వరకు ఎటువంటి ఇసుక త్రవ్వకాలు జరపరాదనీ జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత ఆదేశించారు. అలా జరిపిన యేడల అందుకు ఉపక్రమించిన, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. 500 మీటర్ల దూరం గుర్తించే ప్రక్రియ లో భాగంగా సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ మేరకు చర్యలు జరపుటకుగానూ టాస్క్ ఫోర్స్ టీమ్ ఎస్.ఇ.బి., రెవెన్యూ, జల వనరులు మరియు గనులు భూగర్భ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో బి1 కేటగిరి కింద 10 ఇసుక రీచులకు పర్యావరణ అనుమతుల కొరకు కమిటీ అమోదం తెలిపినది. ఇసుక డిసిల్టేషన్ అనుమతులు నిర్దిష్ట ఆరు నెలల కాల పరిమితితో కూడిన పరిమాణం ను అనుమతులు మంజూరు కొరకు రివర్ కంజర్వేటర్ ను కోరుటకు, తగిన ప్రతిపాధనలు కోసం సమావేశంలో తీర్మానించటమైనది. హైకోర్టు ఉత్తర్వులననుసరించి ఆల్కట్ గార్డెన్స్ లో మూడు ఇసుక రీచ్ల ఉత్పత్తి నిలుపుదలకు మరియు అమలుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక రవాణా వాహనములు అత్యధిక పరిమాణం మరియు తార్పలిన్ లేకుండా రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు మరియు ఉల్లంఘన కు పాల్పడిన వారిపై కేసులు పెట్టుటకు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. విజ్జేశ్వరంలో జరిగే ఇసుక అక్రమ త్రవ్వకములు, రవాణా అరికట్టుటకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థ పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోవు వర్షా కాలం ఋతువులో నిర్మాణాల కోసం ఉపయోగించుటకు తగిన ఇసుక పరిమాణం నిల్వలు చేయవల్సినదిగా ప్రతిమా ఇన్ ఫ్రా వారికి ఆదేశాలు ఇవ్వటం జరిగినది. ఫీజబులిటీ రావలసిన రెండు రీచులు (5 హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణం) సంబందిత శాఖల నుండి అనునతి పొంది తదుపరి చర్యలు తీసుకొనవలసినది గా కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పర్యావరణ అనుమతులు సాధ్యమైనంత వరకు పొంది అన్ని ఇసుక రీచ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ, జిల్లా మైన్స్ అధికారి ఎమ్. సుబ్రహ్మణ్యం, ఆర్ డబ్ల్యు ఎస్ – ఎస్ ఈ డీ. బాల శంకర రావు, డిడి భూగర్భ జలాలు వై.శ్రీనివాస్, సేబ్ అదనపు ఎస్పీ వి. సోమ శేఖర్, డి టి వో కే వి కృష్ణా రావు, ఇరిగేషన్ ఈ రమేష్, , పోలీస్, డిపివో, ఈ ఈ గోదావరీ వాటర్ హెడ్స్, పర్యావరణ, మైన్స్ అధికారులు, ప్రతిమ ఇన్ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేక పెన్షన్ ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది

-నిందలు మాత్రం టిడిపి పైన చంద్రబాబు పైన వేసి గ్లోబుల్ ప్రచారం చేస్తున్నారు. జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్ న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సామాజిక ప్రజా పెన్షన్లు పంపిణీ చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని మొత్తం ఖజానాలోని 13 వేల కోట్ల రూపాయలు తన అనునీయులు కాంట్రాక్టర్లకు దోచిపెట్టి మూడవ తేదీ వచ్చిన బ్యాంకర్లలో డబ్బులు లేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. స్వయంగా ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేసి అడుగగా ఆయన చెప్పిన వివరాలు ఆలకించండి అని నెహ్రూ తన ఫోన్లోని ఆయన వాయిస్‌తో కూడిన వివరాలు విలేకరులకు వివరించడం జరిగింది. వాలంటీర్లు వ్యవస్థ ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళిలో భాగంగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ తీసుకునే వారిని ప్రలోభాలకు గురిచేస్తారని ఉద్దేశంతో వారిని విధుల నుంచి తప్పించి ప్రతి గ్రామంలోని ఉన్న సచివాలయ సిబ్బందికి పెన్షన్లు నిచ్చే బాధ్యత ఇవ్వడం జరిగింది. కానీ వారి దగ్గర డబ్బులు లేక ఈరోజుకి పెన్షన్ పంపిణీ చేయనని స్థితిలో ఉంటే జగన్మోహన్ రెడ్డి దగ్గర నుండి ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థి వరకు ఒక గ్లోబుల్ ప్రచారం నిర్వహిస్తూ ఇదంతా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం చేస్తుందని వారి వల్లే పెన్షన్లు పంపిణీ చేయడం లేదని వారి సొంత మీడియా అయినటువంటి టీవీ9, సాక్షి టీవీ వంటి ఛానల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చంద్రబాబు ఎక్కడైనా తన వాయిస్ లో కానీ తన సంతకం పెట్టి ఇచ్చిన వినతి పత్రంలో కానీ పెన్షన్ లు ఇవ్వద్దని ఉందా అని వైసిపి వారిని ప్రశ్నించడం జరిగింది. ఈరోజు ప్రభుత్వం కూడా 80 సంవత్సరాల దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు, అనారోగ్యంగా ఉన్న వారికి ఇంటి వద్ద పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ఒకటే మనవి ఈ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి జరిగిన వాస్తవాలను ప్రజలకు పెన్షన్ దారులకు వివరించాలని వారికి తగిన సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, శిలామంతుల వీరబాబు, వెలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు మండలం సీతంపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల అందించిన వివరాల ప్రకారం గ్రామంలో రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తి నగ్నంగా తిరగడంతో గ్రామస్తులు మహిళలు భయభ్రాంతులకు గురయ్యారు అన్నారు. గ్రామస్తులు అతనిని వివరాలను అడుగుగా ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన కొంతమంది అతడిపై దాడి చేసినట్టు తెలిపారు. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి దాడికి గురైన వ్యక్తిని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై కే. సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాఠశాలల్లో వాటర్ బెల్స్

## - డివైఇఓ ఆర్‌జెడి రాజు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో 'వాటర్ బెల్స్' కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని డివైఇఓ ఆర్.జె.డి.రాజు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో పలు చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురి కాకుండా పాఠశాలలో వాటర్ బెల్స్ నిర్వహించాలని డివైఇఓ తెలిపారు. రోజు ఉదయం 8.45, 10.05, 11.50 గంటలకు ఖచ్చితంగా బెల్ మోగించాలని ఆ సమయంలో విద్యార్థులు తప్పకుండా నీరు త్రాగేలా చూడాలని డివైఇఓ ఎంఇఓలకు సూచించారు.

# జగన్ అంటే నిజం... నిజాన్నే జనం నమ్ముతారు

- -రాజవోలు ఎన్నికల ప్రచారంలో రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణు
- -టీడీపీ నుంచి 150 మంది వైకాపాలో చేరిక

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** జగన్ అంటే నిజం..



ఆ నిజాన్ని జనం నమ్ముతారని ఏపీ మంత్రి, రాజమండ్రి రూరల్ వైసీపీ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు ఆధ్వర్యంలో రాజవోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన మెర్ల సాయి 150 మందితో పార్టీలో చేరగా వారందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయననే సంక్షేమ కార్యక్రమాలు సీఎం వైఎస్ జగన్ చేశారన్న ఆయన.. వైఎస్ జగన్ చేసిన సంక్షేమ కార్యక్రమాలే మాకు శ్రీరామరక్షగా అభివర్ణించారు. వైఎస్ జగన్ గెలుపును కోరుతూ ప్రజల్లోకి వచ్చామన్నారు. ప్రతి అభ్యర్థిలోనూ ప్రజలు జగన్నే చూస్తారని పేర్కొన్నారు. రూరల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనకు ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడియం మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, పెయ్యల రాజేష్, నక్కా శ్యామ్ బాబు, నక్కా రాజేంద్ర, జుత్తుక వసంత్, బూసి కృష్ణ, మట్టా వీర్రాజు, నిచ్చెనకోల్ల తాతరావు,పేట రామకృష్ణ, ఎస్ రమణ, రత్నరాజు, చెల్లయమ్మ, కోటి బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ సత్తిబాబు కుటుంబాన్ని పరామర్శించిన దవులూరి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఇటీవలే మృతి చెందిన ఎంపీపీ బొబ్బ రాడ సత్తిబాబు తండ్రి అయిన ఎల్లయ్య, అమటం బుల్లిరామరావులు మృతి చెందగా ఆ కుటుంబాలను పెద్దాపురం వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు పరామర్శించారు. బుధవారం ఆయన గ్రామంలో పర్యటించి మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి, గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ప్రాంగణ ఎంపికలు - 136 మంది విద్యార్థులు ఎంపిక

### - విద్యార్థులను అభినందించిన'కిట్స్' చైర్మన్ శ్రీనివాసరావు




**పెద్దాపురం రూరల్ మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం దివిలి-తిరుపతి గ్రామంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి వివిధ కంపెనీల ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలులో కళాశాలకు చెందిన 223 మంది ఆఖరి సంవత్సరం విద్యార్థులు హాజరు కాగా, వివిధ పద్ధతులలో గ్రూప్ డిస్కషన్స్, వ్రాత పరీక్ష తదితర వాటిలలో ప్రతిభ కనబరిచిన 136 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సర్వరామేశ్వరుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ఏఓ జెన్నిబాబు, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.శివ, కె.పెదకాపు, విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి

**-ప్రచారం కోసం అనుమతులు తప్పనిసరి**

**-నామినేషన్ పై సందేహాలు నివృత్తి కోసం ప్రత్యేక విభాగం**

**-జిల్లాలో ఎనిమిది చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం**

**-జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో నామినేషన్లు నమూనా అఫిడవిట్ నమూనా పత్రాలు అందుబాటు లో ఉంచడం జరిగిందనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత తెలియ చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికలఅధికారి కే.మాధవీలత మాట్లాడుతూ, త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న దృష్ట్యా, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి నామినేషన్ స్వీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు. సరైన విధానం లో నామినేషన్‌లని దాఖలు చెయ్యాల్సి ఉంటుందన్నారు. అసంపూర్తిగా, తప్పులతో నామినేషన్‌ను దాఖలు చేస్తే ఎన్నికలలో పోటి చేసే అవకాశం కోల్పోవలసి ఉంటుందనీ తెలియ చేశారు. నామినేషన్లు, అఫిడవిట్ తదితర అంశాలపై సందేహాలు నివృత్తి చేయటం కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ నామినేషన్లు నమూనా, అఫిడవిట్, ఇతర అనుబంధ పత్రాలు పై సందేహాలు నివృత్తి చేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో కొత్త ఓటర్లు గా నమోదు కోసం ఫారం -6 ద్వారా, ప్రస్తుత ఓటర్లు చిరునామా మార్పు,




ఓటు బదలీ కోసం ఫారం 8 అవకాశం ఏప్రిల్ 14 వరకు ఉందని తెలిపారు. కొందరు ఓటు బదలీ కోసం కాకుండా కొత్తగా ఓటు కోసం ఫారం 6 దరఖాస్తు చేసుకోవడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఓటర్ గా ఒక చోట ఓటు ఉంటే కేవలం ఫారం 8 ద్వారా మాత్రమే బదలీ లేదా చిరునామా మార్పు కోసం పరిగణన లోకి తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో ప్రకటించిన ఓటరు తుది జాబితా అనంతరం ఫారం 6,7,8లు 78,335 వచ్చాయని, వాటిలో 72,269 పరిష్కారము చేసినట్లు,ఇంకా6,066పరిశీలనాదశలో ఉన్నట్లు మాధవీలత పేర్కొన్నారు. వీటిలో ఫారం 6 (కొత్త ఓటర్లు) కి చెందిన 4865, ఫారం 8 (మార్పు బదలీ) చెందిన 1187, ఫారం7కి చెందినవి 14 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఎనిమిది చెక్ పోస్ట్ ల ద్వారా నిఘా పెట్టడం జరిగిందనీ, ఇప్పటి వరకు నగదు, మద్యం, వస్తువుల కి సంబంధించిన సుమారు రూ.78 లక్షల విలువ కలిగిన వాటినీ సీజ్ చేసినట్లు తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన అంశాలపై సూచనలు

-కలెక్టరేట్‌లో ఎన్నికలకి సంబంధించిన వివిధ విభాగాలను ఏర్పాటు చేశాం-సువిధా విభాగం ద్వారా వివిధ అనుమతులు జారీ చేయడం జరుగుతొంది-నామినేషన్ నమూనా పత్రాలు అందుబాటులో ఉన్నాయి -త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా అనుమతులు లేనీ వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు-ప్రచార వ్యవధిలో, అభ్యర్థి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలకు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలి.-సభలు , సమావేశాలు , మైక్ ప్రచారం నిమిత్తం స్థానిక సంస్థలకు నిర్ణీత రుసుం చెల్లించాలి స్థానిక సంస్థల ద్వారా ఫార్మాట్‌కు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలి. ఏ రోజూ ప్రచారం లో ఎంత మంది పాల్గొంటున్నారు.. ఎన్ని వాహనాలు ఉంటాయి, వాటి నంబర్ల వివరాలు ఖచ్చితంగా అందచేయాలి. వీడియోలు, ఇతర ప్రచార అంశాలకి సంబంధించిన ఏదైనా ధరఖాస్తు తిరస్కరించిన యెడల , అభ్యంతరాల సరి చేసుకుని తిరిగి దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్‌లో ద్వారా గానీ, నేరుగా వొచ్చి గానీ అనుమతులు తప్పనిసరి . అభ్యంతరం వ్యక్తం చేసినా వాటిపై ఏ విధముగా సవరించి దరఖాస్తు చేసుకోవాలో వివరాలు తెలియ చేస్తాం. ఇప్పటికే రాజకీయ పార్టీలకు నియమ నిబంధనలు పై అవగాహన కల్పించడం జరిగింది , సువిధా పోర్టల్ లో సమగ్ర సమాచారం అందుబాటులో ఉన్నాయి. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, రాజమండ్రీ పార్లమెంటు ఏ ఆర్వో ఆర్. కృష్ణనాయక్,రాజకీయా పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ఎన్. రమేష్ (శ్యామ్) , బి ఎస్పి పి. విజయ్ కుమార్, బీజేపీ - జి. వెంకటరావు, సీపీఎం - ఎస్ ఎస్ మూర్తి , టిడిపి - సిహెచ్ మణి కృష్ణ , వైయస్ఆర్ సీపీ వై.వి.యస్. శ్యామల, ఎన్నికల సిబ్బంది సునీల్, గిరీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి కృషి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు యాగంటి చలపతిరావు అన్నారు. బుధవారం సాయంత్రం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కార్యవర్గ సభ్యులకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, న్యాయవాద గుమస్తాలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గంలో సెక్రెటరీ తక్కెళ్ళ చిట్టిబాబు,వైస్ ప్రెసిడెంట్ మద్రి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ యాదాటి ప్రకాష్ రావు, కోశాధికారి వి.రాజ వరప్రసాద్, లేడీ రిప్రజెంటేటీవ్ పి.తారా కుమారి, స్పోర్ట్స్ సెక్రటరీ పి. హరీష్, లైబ్రరీ సెక్రటరీ అరవింద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి శ్రీనివాసరావు, న్యాయమూర్తులు ధర్మారాజు, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్‌లో రాజవొమ్మంగి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ నేచరల్ ఆర్ట్స్ కాంపిటేషన్‌లో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ తెలిపారు.ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంపిటేషన్ లో పాఠశాల నుండి 40మంది విద్యార్థులు పాల్గొని 6గురు విద్యార్థులు గోల్డుమెడల్స్, ఇరువురు విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించారన్నారు. ఆశజ్యోతి, కామేశ్వరి, సిరివల్లి, హారికగోల్డుమెడల్, సాయిచంద్రిక,సేవంతిక సిల్వర్ మెడల్ సాధించగా బుధవారం పాఠశాలలో వీరందర్నఅభిందించి హెచ్ ఎం గోపాలకృష్ణ, పాఠశాల చైర్ మెన్ వీరబాబు బహుమతులు అందజేశారు. తర్ఫీదునిచ్చినడ్రాయింగ్ టీచర్ కొండబాబు ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా శ్రీ చైతన్య 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే





**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట శ్రీచైతన్య స్కూల్ లో బుధవారం5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.లక్ష్మణరావు, గౌరవ అతిథిగా శ్రీచైతన్య పిఠాపురం ప్రాంతీయ ఇంచార్జ్ పి. శ్రీనివాస్ హాజరైయారు. ఈ కార్యక్రమం జగ్గంపేట ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. అనంతరం జగ్గంపేట సి ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న స్థాయి నుంచి చదువులో మంచిగా చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగడానికిఇటువంటికార్యక్రమాలు ఎంతగానో ఉపయోగప డతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బై జగ్గంపేట బ్రాంచ్ ఏవో వి.వి.సత్యనారాయణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ B.రమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జోరుగా తెలుగుదేశం ఎన్నికల ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిం చారు సామర్లకోట పట్టణ పరిధి 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. సామర్లకోట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, జనసేన నాయకులు పాల్గొని ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిని గద్దె దింపడమే లక్ష్యం

### -కూటమి అభ్యర్థి శివరామరాజు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా కూటమి ఏర్పాటు జరిగిందని, పొత్తుల్లో భాగంగా అనపర్తి నియోజకవర్గం టికెట్ బిజెపికి కేటాయించడం జరిగిందని, బిజెపి అధిష్టానం ఉమ్మడి కూటమి అభ్యర్థిగా నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అయిన నన్ను ప్రకటించడం జరిగిందని కూటమి అభ్యర్థి శివరామరాజు అన్నారు. కూటమిలో భాగంగా అన్ని పార్టీలను కలుపుకొని ప్రణాళిక ప్రకారం ఎన్నికలకు వెళ్తామని, అనపర్తి నియోజకవర్గంలో విజయం సాధిస్తామని అన్నారు. ఒకవేళ మార్పులు చేర్పులు ఏమైనా జరిగితే అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే కూటమి యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. కూటమిలో మిత్రపక్షాలైన తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులను కలుపుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఒక సామాన్య వ్యక్తికి బిజెపి టికెట్ కేటాయించడంపై ప్రజలు, బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేడపాటి హరినారయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ వెంకటరమణ, మండల అధ్యక్షులు తాడి గంగిరెడ్డి, కాకి సత్యనారాయణ, సాయిరాం, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి, దొరబాబు, పెదపూడి రాజు,వాగేలరాజేష్, సోడసాని ప్రసాద్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## పిఠాపురంలో పవన్ పోటీ కాపు ఓట్ల కోసమే

**-కులం లేదంటూనే కుల రాజకీయాలు చేస్తున్నారు**

**-పిఠాపురానికి ఏం చేశారో వైసిపి అభ్యర్థి వంగా గీత చెప్పాలి**

**-జై భీమ్ రావ్ భారత్ పార్టీ జగ్గారపు మల్లికార్జున**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాపు సామాజిక వర్గ ఓట్ల కోసమే పిఠాపురం నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నారని, కులం లేదంటూనే కుల రాజకీయాలు చేయడం సమంజసం కాదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జగ్గారపు మల్లికార్జున అన్నారు. పిఠాపురం స్థానిక సూర్య గ్రంథాలయ సమావేశపు పాలు నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ... తాను పిఠాపురం నియోజకవర్గం నుండి ఈ ఎన్నికల్లో జై భీమ్రావు భారత్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని, తను పిఠాపురం నియోజకవర్గానికి చెందిన స్థానిక వ్యక్తినని, నియోజకవర్గం లో నెలకొన్న అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. పిఠాపురం నుండి పోటీ చేస్తున్న పవన్ కు ఇక్కడ ఏం తెలుసు అని పోటీ చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని, ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని, కానీ తనకు కులం లేదంటూనే... కాపు సామాజిక వర్గం ఓట్ల కోసమే పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారు తప్ప నియోజకవర్గం మీద ప్రేమతో కానీ, ప్రజలపై అభిమానంతో కానీ పోటీ చేయట్లేదన్నట్లు తాను భావిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పార్టీ కోసం పనిచేసిన వందల సంఖ్యలో నాయకుల్ని నడిరోడ్డు మీద వదిలి ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని కేవలం 21 స్థానాలకే పరిమితమైనప్పుడే నీ బలం ఏంటో తెలుస్తుందని, ప్రశాంతంగా ఉండే పిఠాపురం నియోజకవర్గంలో హడావుడి రాజకీయాలు హెలికాప్టర్ రాజకీయాలు చేస్తున్న పవన్ ని, పవన్ రాక ముందు పిఠాపురం ఎలా ఉంది వచ్చిన తర్వాత ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏది అవసరమో పవన్ నేరుగా వారి వద్దకు వెళ్లి తెలుసుకోగలరా అని ప్రశ్నించారు. పిఠాపురం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఉన్న వంగా గీత గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు, ఎంపీగా పనిచేసినప్పుడు నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, ఇక్కడే చదువుకున్న స్థానికుడినని, న్యాయవాదిగా ఉన్న తనకు నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు.

## తొలిరోజు 40 శాతం పించన్లు పంపిణీ



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పెన్షన్ పంపిణీలో భాగంగా తొలి రోజు సుమారు 40 శాతం మంది సామాజిక భద్రత పింఛను దారులకు రూ.29 కోట్ల 26 లక్షల మేర పెన్షన్ సొమ్ము పంపిణీ చేయటం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న 2,43,831 మందికి పెన్షన్ లబ్దిదారులకు రూ.72,39,79,500 లు అంద చేయ్యాల్సి ఉండగా బుధవారం రాత్రి 8 గంటల వరకు 95,819 మందికి రూ.29,26,24,000 పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏప్రియల్ 4,5, 6తేదీ వరకు ఈ పెన్షన్ లని సచివాలయాలు ద్వారా పంపిణీ చేయటం జరుగుతుంది అని తెలిపారు. తోలి రోజూ బ్యాంకుల నుంచి డబ్బు ఉపసంహరణ ప్రక్రియ వలన మధ్యహ్నం నుంచి ప్రారంభించారని, రేపటి నుంచి ఉదయం 7 గంటలకి ఇళ్ళకి వెళ్ళి లేవలేని స్థితిలో వున్న, 40 శాతం పైబడి ఉన్న పి డబ్ల్యు డి పెన్షన్ దారులకు పెన్షన్ సొమ్ము అందచెయ్యనున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. తొలి రోజున పెన్షన్ పంపిణీ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పంపిణీ చేయటం జరిగిందన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యత

### -ఏప్రిల్ 14 వరకు కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం- ఆర్వో ఎమ్. మాధురీ




**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజక వర్గ పరిధిలో ఉన్న ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వెయ్యాలనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అనపర్తి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎమ్. మాధురీ విజ్ఞప్తి చేశారు. బుధవారం అనపర్తి లో ఓటర్ల కు ఓటు హక్కు వినియోగించడం పై తేతలి రామిరెడ్డి మంగయ్య అమ్మ కళావేదిక వద్ద నుండి దేవి చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో ఎమ్. మాధురీ మాట్లాడుతూ, నియోజక వర్గం లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పకుండా విజ్ఞతతో తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ఉండడం ఎంత ముఖ్యమో ఆ ఓటు హక్కును పోలింగు రోజున వొచ్చి వెయ్యడం కూడా అంతే ప్రాధాన్యతా కలిగి ఉందనీ తెలిపారు. 85 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం కోసం ఎన్నికల కమీషన్ హెూమ్ ఓటింగు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.

**-కొత్తగా ఓటరుగా నమోదుకి ఏప్రియల్ 14 వరకు అవకాశం**

2024 ఏప్రిల్ 1 వ తేదీ కి 18 ఏళ్ళు నిండిన యువ ఓటర్లు, కొత్త ఓటర్ గా నమోదు కి ఏప్రిల్ 14 వరకు ఆన్లైన్ ద్వారా నమోదు కి అవకాశం ఉందని తెలిపారు. యువ ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రస్తుత ఓటర్ల గా ఉన్న వారు నియోజక వర్గ మార్పు, చిరునామా మార్పు కోసం ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా ఓటర్ గా నమోదు కోసం చివరి అవకాశం అన్నారు. ఓట్ల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచనల చేస్తూ అనపర్తి పురవీధుల గుండా ప్లకార్డులతో అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ లో ఏ ఆర్వో/ తహసీల్దార్ లు సునీల్ బాబు, కృష్ణ , జిబిఆర్ కళాశాల కోఆర్డినేటర్ ఆనంద్, బి ఎల్ వో లు , వీఆర్వో, వీఆర్ఏ, అంగన్వాడీ ,సచివాలయ సిబ్బంది ఎన్నికల సిబ్బంది, విద్యార్థులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

## హెూం ఓటింగ్ విధివిధానాలపై అవగాహన

### -ఆర్వో ఎమ్.మాధురీ



అనపర్తి, మేజర్ న్యూస్ : హెూం ఓటింగు కోసం సమగ్ర ఇంటింటి సందర్శన చేసి ఆ కేటగిరిలో ఉన్నటువంటి ఓటర్లను గుర్తించి, సంభందిత అంగీకార పత్రం పొందడం జరిగిందనీ, హెూం ఓటింగ్ నిమిత్తం తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన అవసరమనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అనపర్తి ఆర్వో ఎమ్. మాధురీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అనపర్తి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెూమ్ ఓటింగు పై నోడల్ అధికారులు, సూపర్ వైజర్, బి ఎల్ వో లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్వో ఎమ్ మాధురీ మాట్లాడుతూ, 85 ఏళ్లు ఉన్న వృద్ధుల నుంచి, 40 శాతం దివ్యంగుల నుంచి ఫారం 12 డి ద్వారా అంగీకార పత్రం తీసుకున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న 216 పోలింగ్ కేంద్రాల పరిధిలో హెూం ఓటింగు కి సంబంధించిన ఓటర్లు ఉన్నారన్నారు . నియోజక వర్గంలో 1149 మంది 85 ఏళ్లు, పైబడిన ఓటర్లు ఉన్నారనీ వారిలో పురుషులు 442 , మహిళలు 707 మంది ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా దివ్యాంగ ఓటర్లు (పి డబ్ల్యు డి) 2,675 మంది ఉండగా పురుషులు 1617 , స్త్రీలు 1058 ఉన్నట్లు తెలిపారు. ఫారం 12 డి తీసుకున్న వారికీ ఇంటి వద్దనే పోలింగు సిబ్బంది వొచ్చి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఓటు హక్కును కల్పించడం పై అవగాహన కల్పించడం జరిగిందనీ రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సూపర్వైజర్ లు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్దాంతాలను నెరవేర్చే పార్టీ ఒక్క వైఎస్ఆర్ పార్టీ సునీల్, దొరబాబు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో డా. బి ఆర్ అంబేద్కర్ సిద్దాంతాలను నెరవేర్చే పార్టీ ఒక్క వైఎస్ఆర్ పార్టీయే నని, అందువల్ల త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజారిటీ తో గెలిపించాలని కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి దవులూరి దొరబాబులు అన్నారు. పెద్దాపురం నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ కలయిక సమావేశం స్థానిక పెద్దాపురం రోడ్డులోని హెలీ ప్యాడ్ ప్రాంగణంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. 4వ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ ల అధ్యక్షతన జరిగిన సభకు ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి దొరబాబు, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పెదపాటి అమ్మాజీ, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నేతల నాని, వైసీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు మడికి సోనియా తదితరులు పాల్గొన్నారు. దళితులు ఆర్థికంగా నిలదొక్కుకుంటే సమానత్వం సాధ్యమవుతుందని, దానికి గానూ చదువుకున్న యువత కోసం కాకినాడలో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేసి, ఉచిత శిక్షణలుఇచ్చి ఉద్యోగాలు అందించే విధంగా కార్యాచరణ చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా సభలో దళిత నాయకులు నాని, మాల కార్పొరేషన్ చైర్ పర్సన్ అమ్మాజీ, మైనార్టీ రాష్ట్ర నాయకురాలు మడికి సోనియా, సీనియర్ నాయకులు డా. గోరకపూడి చిన్నయ్య దొర తదితరులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో ఇంకా రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్ పర్సన్ కనకాల మహాలక్ష్మి, దళిత నాయకులు లింగం శివ, రాష్ట్ర అయ్యారాక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి, నియోజక వర్గ పరిధిలోని దళిత కౌన్సిలర్ లు, నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మిరియాల శిరీషకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదు

### -టిడిపి ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు



కూనవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కోతులు గుట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు అధ్యక్షతన బుధవారం నాడు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గత 5సంవత్సరలుగా ఈ నియోజకవర్గంలో కష్టపడినటువంటి నాయకురాలు వంతల రాజేశ్వరి ని కాదని మిరియాల శిరీష దేవికి టిక్కెట్ ఇవ్వడం ఇక్కడ ఉన్నటువంటి ప్రజలు కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని సమస్యలపై అవగాహన రాజకీయ అనుభవం లేకపోవడం మరియూ శిరీష దేవి భర్త మఠం భాస్కర్ పై అనేక అవినీతి ఆరోపణలు కలిగి ఉండటంతో గెలిచే స్థానాన్ని చేజేతుల వైఎస్ఆర్ పార్టీ చేతిలో పెట్టడం అవుతుందని రాజేశ్వర్ కి కాకపోతే పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్నటువంటి నాయకులు చాలామంది ఉన్నారని వారికి ఇవ్వాలని లేని పక్షంలో రాజీనామాలకు సిద్ధమవుతామని అధిష్టానం పునరాలోచించి టికెట్ మార్చాలని కష్టపడేవారికి అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి కాచవరం సర్పంచ్ సూదిపాక రమణ ,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, అరకు రైతు సంఘం అధ్యక్షులు తోటకూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బట్టు భాస్కరరావు శివయ్య, కారం రత్తయ్య,టేకుబక్క ఉప సర్పంచ్ బుచ్చిరాజు, రసూల్ మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్చంద్, యూనిట్ ఇన్చార్జి దాసరి నాగేశ్వరరావు, మోసం రాము భూత్ ఇంచార్జ్ మడకం చిన్ని ,రవి కిషోర్, సూదిపాక రాజారావు, బోడ వెంకటేశ్వర్లు, వెల్లంకి వెంకన్న ,మడకం వెంకటరత్నం, సోదే రమేష్, వెంకన్న, టిడిపి ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.